విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 14, నవంబర్ 2022

ప్యాకేజ్ స్టార్ కుళ్ళు, కుతంత్ర రాజకీయాలు మానుకోవాలి

విశాలాంధ్ర - నంద్యాల : రాష్ట్రంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న అవినీతి రహిత, ప్రజాహిత పారదర్శక సంక్షేమ అభివృద్ధి పాలనను చూసి ఓర్చుకోలేని చంద్రబాబు ఆయన దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్ కుళ్ళు కుతంత్ర రాజకీయాలు చేయడం సరికాదని నంద్యాల ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి హితవు పలికారు. నంద్యాలలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఎమ్మెల్యే శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు ఉస్కో అంటే పవన్ కళ్యాణ్ పరుగులు పెడుతూ ఒక జెండా, అజెండా లేకుండా చంద్ర బాబు ఇచ్చిన స్క్రిప్ట్ తో నటిస్తున్నాడన్నారు. పేదప్రజల సొంత ఇంటి కలను నెరవేర్చడానికి రాష్ట్రంలో జగనన్న కాలనీలను ఏర్పాటు చేసి ప్రజల యొక్క చిరకాల కోరికను నెరవేర్చడానికి ఎంతో కృషి చేస్తున్నాడన్నారు. వైజాగ్, నంద్యాలలో పేదలకు ఇళ్లను ఏర్పాటు చేయకుండా తెదేపా నేతలు కోర్టులకు వెళ్లి అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమని ఇదేనా చంద్రబాబుకు ప్రజలపై ఉన్న వైఖరి అని సూటిగా ప్రశ్నించారు. టీడీపీ వేసిన మూడు కేసులలో ఇప్పటికే ముఖ్యమంత్రి జగన్ చొరవతో రెండు కేసులలో గెలిచామన్నారు. దీనినిబట్టి న్యాయం ఎవరి వైపు ఉందో ప్రజలు గమనిస్తున్నారన్నారని, పేదల ఇళ్లకు, హాస్పిటల్ లకు, మెడికల్ కళాశాలలకు ఏ అభివృద్ధి కార్యక్రమం చేపట్టిన అడ్డుకోవడం టిడిపి వంతైందన్నారు. నంద్యాలలో 10లక్షల విలువైన స్థలంలో 7 వేల ఇళ్లను కేవలం ఒక్క రూపాయితోనే పేద ప్రజలకు అందిస్తున్న ఘనత తమదేనన్నారు. గడప గడప కార్యక్రమంలో ప్రజల నుండి వస్తున్న విశేష స్పందన, ప్రేమ ఆశీస్సులు అండ దండలు తమను, తమ ప్రభుత్వాన్ని గెలిపిస్తాయన్నారు. ఈ సమావేశంలో నంద్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ పామ్ షావాలి, కో ఆప్షన్ సభ్యులు సలాముల్లా, వైసిపి నాయకులు పున్నశేషయ్య,జకీర్ హుషేన్, అమృతరాజ్, పార్థుడు, అడ్వకేట్ ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర - డోన్ : ఉద్యోగ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న కత్తి నరసింహా రెడ్డి, పోతుల నాగరాజును గెలిపించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగ నాయుడు అన్నారు. ఆదివారం డోన్ పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ఎమ్మెల్సీ అభ్యర్థుల ను గెలిపించాలని విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రులు ఓటు హక్కును నమోదు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం తరపున పనిచేస్తున్న వాలంటీర్లను ఉపయోగించుకోరాదని ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారేసిన... ఈ రాష్ట్ర ప్రభుత్వం వలేంటీర్ల ద్వారా నమోదు చేయిస్తూ న్నారని విమర్శించారు. వాలంటీర్ల ప్రమేయం లేదని అభ్యర్థులు గుర్తించి నేరుగా ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. గతంలో పట్టభద్రుల తరపున గెలిచిన వెన్నపూస గోపాల్ రెడ్డి పట్టభద్రుల తరపున ఏ రోజు కూడా అసెంబ్లీలో ప్రస్తావించలేదన్నారు. అయితే ఆయన కొత్త పంతా ఎంచుకుని ఆయన కుమారుడు రవీంద్రారెడ్డిని బరిలో దింపుతున్నారన్నారు. ఉద్యోగ అవకాశాల కొరకు గోపాల్ రెడ్డి ఏ రోజు కూడా స్పందించడం లేదన్నారు. కావున ఎస్టియు, యుటిఎఫ్, పిడిఎఫ్ అభ్యర్థులు బలపరిచిన కత్తి నరసింహారెడ్డి సిపియస్ రద్దు కోసం ఉద్యోగుల సమస్యలపై గళం విప్పుతున్నారన్నారు. నిరుద్యోగ సమస్యల కోసం అసెంబ్లీలో మాట్లాడరన్నారు. కావున నిత్యం ప్రజా సమస్యల కొరకై ఉద్యోగుల సమస్యల కొరకై పోరాటం చేస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థులు కత్తి నరసింహారెడ్డి, పోతుల నాగరాజులను గెలిపించాలని సూచించారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు రాధాకృష్ణ, సిపిఐ మండల కార్యదర్శి పులి శేఖర్, పట్టణ కార్యదర్శి నారాయణ,జిల్లా సమితి సభ్యులు గౌండ బాషా, ప్రభాకర్, నాయకులు పుల్లయ్య, ప్రతాప్ లు పాల్గొన్నారు.

ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులుగా డాక్టర్ రవికృష్ణ ప్రమాణస్వీకారం

విశాలాంధ్ర - నంద్యాల : ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులుగా డాక్టర్ రవికృష్ణ ప్రమాణస్వీకారం చేశారు. స్థానిక సౌజన్య ఫంక్షన్ హాల్ లో జరిగిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ 7వ రాష్ట్ర సదస్సులో ఐఏమ్ఏ రాష్ట్ర అధ్యక్షులుగా డాక్టర్ రవికృష్ణ ప్రమాణ స్వీకారం చేశారు. ఐఏమ్ఏ జాతీయ అధ్యక్షులు డాక్టర్ సహజానంద ప్రసాద్ సింగ్,నంద్యాల ఎంపి పోచా బ్రహ్మానంద రెడ్డి, నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఐఏమ్ఏ రానున్న సంవత్సర జాతీయ అధ్యక్షులు డాక్టర్ శరద్ అగర్వాల్, గత సంవత్సర జాతీయ అధ్యక్షులు డాక్టర్ జయాలాల్, ప్రపంచ మెడికల్ అసోసియేషన్ కోశాధికారి, మాజీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ రవి వాన్ ఖెడ్ కర్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గత సంవత్సర అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాసరాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఐఎంఏ జాతీయ అధ్యక్షులు డాక్టర్ సహజానంద ప్రసాద్ సింగ్ డాక్టర్ రవికృష్ణతో పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. డాక్టర్ రవికృష్ణతో పాటు రాష్ట్ర ఐఎంఏ జనరల్ సెక్రెటరీగా ఫణిధర్, ఫైనాన్స్ సెక్రటరీగా రవీంద్ర, వచ్చే సంవత్సరానికి అధ్యక్షులుగా ఎన్నికైన డాక్టర్ జయచంద్ర నాయుడు, ఉపాధ్యక్షులుగా చక్రవర్తి, భూషణ్, మనో రంజన్ రెడ్డి, రసిక సంఘ్వి, ఎమ్.ఎస్. శర్మ, సుబ్బా రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలుగా హేమలత, కార్యదర్శిగా డాక్టర్ వసుధ, మిషన్ పింక్ విభాగం అధ్యక్ష కార్యదర్శులు దుర్గారాణి, సౌజన్య, వైద్య విద్యార్థుల నెట్ వర్క్ చైర్మన్ డాక్టర్ కలేషా భాష, జూనియర్ డాక్టర్స్ నెట్ వర్క్ చైర్మన్ గా డాక్టర్ కిరణ్, హాస్పిటల్ బోర్డ్ చైర్మన్గా డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం, జనరల్ ఫిజిషియన్ విభాగం డైరెక్టర్ గా డాక్టర్ పి.యస్. శర్మ పదవీ భాద్యతలు స్వీకరించారు. ఐఎంఎ జాతీయ డాక్టర్ సహజనందా ప్రసాద్ సింగ్ మాట్లాడుతూ ఐఎంఎ దేశ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ సంస్థ సభ్యులు ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రులలో చికిత్సలు అందిస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాలలో ఇంత పెద్ద స్థాయిలో వైద్య సదస్సు నిర్వహించడం నంద్యాలకు గర్వ కారణమన్నారు. నంద్యాల, విజయవాడలో ఐఎమ్ఎ భవన నిర్మాణానికి కృషి చేస్తామని అన్నారు. నంద్యాలకు చెందిన డాక్టర్ రవికృష్ణ ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నిక కావడం సంతోషకరమన్నారు.

రుద్రాక్ష గుట్ట లబ్ధిదారులకు పట్టాలు ఇవ్వాలి

విశాలాంధ్ర - డోన్ : రుద్రాక్ష గుట్ట లబ్ధిదారులకు పట్టాలు ఇవ్వాలని తహశీల్దార్ కార్యాలయం దగ్గర జరిగే ఆందోళనను విజయవంతం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి పులి శేఖర్, పట్టణ కార్యదర్శి నారాయణలు అన్నారు. ఆదివారం పట్టణంలోని సీపీఐ సనక్కి రామన్న భవనంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.వారు మాట్లాడుతూ డోన్ పట్టణ సమీపంలో ఉన్న రుద్రాక్ష గుట్టలో ఇల్లు లేని నిరుపేదలకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో గత 15 సంవత్సరాలుగా రుద్రాక్షగుట్ట స్థలాలకు పట్టాలు కావాలని జరుగుతున్న పోరాటం అంతా కాదన్నారు. ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి అధికారం మదముతో పోలీసులు అడ్డుపెట్టి రుద్రాక్ష గుట్ట లబ్ధిదారుల స్థలాల జోలికొస్తే గతంలో రుద్రాక్ష గుట్ట స్థలాల జోలికి వచ్చిన నాయకులను ఎంతోమంది ఇంటి దగ్గర కూర్చోబెట్టిన చరిత్ర రుద్రాక్ష గుట్టలబ్ధిదారులకు ఉందన్నారు. అక్రమ కేసుల లాంటి దెబ్బలు సిపిఐ పార్టీకి కొత్తేమీ కాదని... భూమికోసం... భుక్తి కోసం ఎంతోమంది ప్రాణ త్యాగాలు చేసిన ఘన చరిత్రలో సిపిఐ పార్టీకి ఉందన్నారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డికి రెవెన్యూ అధికారులను పేదల పక్షాన భారత కమ్యూనిస్టు పార్టీ పేదలకు న్యాయం చేయాలని మరొక్కసారి విన్నవించుకుంటున్నామన్నారు. న్యాయం చేయని యెడల పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధమవుతామని వారు హెచ్చరించారు. సిపిఐ జిల్లా సమితి సభ్యులు గౌండ బాషా, ప్రభాకరు, ఏఐటియుసి నియోజవర్గ అధ్యక్ష కార్యదర్శులు అబ్బాస్, పుల్లయ్య, శాస్త్రి పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-డోన్ : రాజమండ్రిలో జరుగుతున్న భవన నిర్మాణ కార్మిక సంఘం 7వ జాతీయ మహాసభ లను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి వి.సుంకయ్య భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డిసి.రహిమాన్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయం నందు డోన్ నియోజకవర్గ భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశం పుల్లయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న సుంకయ్య డిసీ రహిమాన్ అబ్బాస్ సురేంద్ర మాట్లాడుతూ భారత దేశంలో వ్యవసాయం తర్వాత అతిపెద్ద రెండవరంగం భవనిర్మాణరంగమని 92 శాతం మంది కార్మికులు నో వర్క్ నో పే ఉంటే అందులో అధిక సంఖ్య లో భవన నిర్మాణ కార్మికుల ఉన్నారన్నారు. ఇంత పెద్ద సంఖ్యలో కార్మికులు ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భవన నిర్మాణ కార్మికులకు వరగబెట్టింది ఏమీ లేదని వారు అన్నారు. 1996లో భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని కార్మికులు పోరాడి సాధించుకుంటే కార్మికుల చెమటోడ్చి పనిచేస్తే బిల్డింగ్ యాజమాన్యం నుండి వచ్చే 1 పెర్సెంట్ డబ్బులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇతర పథకాల కోసం కోట్లాది రూపాయలు వాడుకొని భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి గండి కొట్టారని నాడు చంద్రబాబు వాడుకుంటే నేడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నవరత్నాలకు భవనిర్మాణ సంక్షేమ నిధులను 450 కోట్ల రూపాయలు నిధులు మళ్లించుకున్నారన్నారు.భవననిర్మాణ కార్మికుల పట్ల నిర్లక్ష్యం చేస్తున్నారని, వారన్నారు రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులు తమ పథకంలో భాగంగా సంక్షేమ పథకాన్ని అమలు చేయాలని 32వేల అప్లికేషన్లు పెట్టుకున్నారు వాటిని పట్టించుకోవడం లేదని మండి పడ్డారు.భవన నిర్మాణ కార్మికుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలపై ఈనెల 26,27,28 తేదీల్లో రాజమండ్రిలో జరుగుతున్న జాతీయ మహాసభల్లో చర్చించి భవిష్యత్తు పోరాటాలు నిర్ణయం చేస్తామని తెలిపారు. బిల్డింగ్ ఆర్ సి సి వర్కర్స్ యూనియన్ నాయకులు యాడికి రెహమాన్, సుధాకర్ నాయుడు, పెద్దరాజు, పాలిష్ కట్టర్ యూనియన్ నాయకులు ప్రసాద్, రఫీ, పెయింటర్ వర్కర్స్ యూనియన్ నాయకులు విజయకుమార్, సుంకన్న అధిక సంఖ్యలో నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

ఫ్యామిలీ కౌన్సిలింగ్ నిర్వహించిన డిఎస్పి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణం లోని డిఎస్పి కార్యాలయంలో సబ్ డివిజన్ పోలీస్ అధికారి సుధాకర్ రెడ్డి ఆధ్వ ర్యంలో ఆదివారం ఫ్యామిలీ కౌన్సిలింగ్ నిర్వహించారు. వివిధ కుటుంబ కారణాలతో విడిపోయిన జంటలను పిలిపించి న్యాయవాదుల సమక్షంలో ఫ్యామిలీ కౌన్సిలింగ్ నిర్వహించి వారిని ఒకటిగా చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ డిఐజి, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఫ్యామిలీ కౌన్సిలింగ్ కట్టుదిట్టంగా అమలు చేస్తామన్నారు. కుటుంబ కలహాల వల్ల వల్ల ఎన్నో కాపురాలు ఇబ్బంది పడుతున్న పరిస్థితులలో వారి కాపురాలు చక్కదిద్ది తిరిగి జీవితం కొనసాగించేందుకు ఫ్యామిలీ కౌన్సిలింగ్ నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు టి.ఎం.సి. వేణు గోపాల్, అమిర్భాష,న్యాయవాదులు సోమశేఖర్ రెడ్డి, సరిత, రమాదేవి, టౌన్ ఎస్ఐ తిమ్మయ్య పాల్గొన్నారు.

స్పందన కార్యాలయం మార్పు

విశాలాంధ్ర-ఉయ్యాలవాడ : ప్రతి వారం నిర్వహించే స్పందన కార్యక్రమం కార్యాలయాన్ని మార్పు చేసినట్లు తహసీల్దార్ రవికుమార్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ గతంలో రెవెన్యూ కార్యాలయంలో సౌకర్యాలు లేకపోవడంతో మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే వారన్నారు. ప్రస్తుతం రెవెన్యూ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించేందుకు అన్ని రకాల సౌకర్యాలు పూర్తి చేశామన్నారు. ఆయా సచివాలయాల్లో ప్రజల సమస్యలు పరిష్కారం కానిచో సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమంలో ప్రజలు తమ వినతులు అందజేయవచ్చునని తెలిపారు. మండల స్థాయి అధికారులు అందరూస్పందనకార్యక్రమానికి హాజరుకావాలని సూచించారు.

పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ

విశాలాంధ్ర-బనగానపల్లె : పేదలకు పెద్ద ఎత్తున ఇళ్ల పట్టాలు ఇచ్చిన ఘనత వైసిపి ప్రభుత్వానికి దక్కిందని బనగానపల్లె నియోజకవర్గ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని నివాసంలో బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక 30.25 లక్షల ఇళ్ల పట్టాలను పంపిణీ చేయడం జరిగిందని. ఇందులో ఇప్పటివరకు గృహాల నిర్మాణం21.25 లక్షలు చేపట్టడం జరిగిందని తెలిపారు.

పైపులైన్ కోసం పలు చోట్ల రోడ్డును తవ్వారు... వదిలేశారు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : ప్రధాన త్రాగునీటి పైపు లైన్ నిర్మాణం కోసం కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా 544డి జాతీయరహదారిని పలుచోట్ల త్రవ్వి వదిలేయడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.రహదారిని అడ్డంగా తవి వదిలేయడంతో లోతైన గుంతలు ఏర్పడి వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. పైప్లైన్ ఏర్పాటుచేసి సంవత్సరం గడిచిన గుంతలను మాత్రం పూడ్చకుండా అలాగే వదిలేశారు. కనీసం హెచ్చరిక బోర్డు కూడా లేకపోవడంతో వేగంతో వచ్చే వాహన డ్రైవర్లకు దగ్గరికి వచ్చేంతవరకు గుంతలు కనపడక ప్రమాదానికి గురవుతున్నారు. మండలంలోని కొలిమిగుండ్ల, రాఘవ రాజు పల్లి, అంకిరెడ్డిపల్లి గ్రామాల్లోని ప్రధాని రహదారిపై ఆరు చోట్ల పైప్ లైన్ ల కోసం రోడ్డును తవ్వేశారు. అవుకు రిజర్వాయర్ నుండికొలిమిగుండ్ల మండలంలోని పలు గ్రామాలకు రెండో విడత కింద త్రాగునీరు అందించేందుకు పైప్లైన్ ఏర్పాటు చేశారు.కాంట్రాక్టర్ ఆయా గ్రామాల పరిధిలో పైప్ లైన్ నిర్మాణం కోసం రోడ్డును అడ్డంగా తవ్వి వదిలేయడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్న సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. చోద్యం చూస్తున్న అధికారులు ఇప్పటికైనా తగిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

మెరుగైన వైద్యానికి వైయస్ఆర్ ప్రభుత్వం భరోసా

విశాలాంధ్ర - నంద్యాల : అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన16 మందికి 15లక్షల ఆర్థిక సహాయాన్ని (చెక్కులు) ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్ రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు.ఎమ్మెల్యే శిల్ప రవి మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గంలోని 16 మంది లబ్ధిదారులకు 15 లక్షల రూపాయలు చెక్కులను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నేడు అందించడం జరిగిందని, అలాగే రాష్ట్రంలో వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో వందలాది మంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించినట్లు తెలియజేశారు. పలువురు కౌన్సిలర్ల, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

శ్రీశైలంకి పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర - శ్రీశైలం : ప్రముఖ సేవ క్షేత్రమైన శ్రీశైల మహా క్షేత్రంలో కార్తీకమాస 3వ వరాన్ని పురస్కరించుకొని వరుస సెలవులు రావడంతో అధిక సంఖ్యలో భక్తులు శ్రీశైలం చేరుకొని మొక్కులు తీర్చుకుంటున్నారు. అధిక సంఖ్యలో భక్తులు రావటంతో భక్తులకు వసతి దొరకక రోడ్లమీదనే పడుకుంటున్నారు. దర్శనం గంటల తరబడి వేచి ఉన్న భక్తులు దర్శనానంతరం ఊరికి వెళ్లే క్రమంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తడంతో రెండు నుండి మూడు గంటలసేపు ఆలస్యం అవుతుంది రూములో దొరక్క స్థానాలు చేసుకునేందుకు భక్తులు ఇబ్బంది పడుతున్నారు .ఎక్కువ సంఖ్యలో భక్తులు రావడంతో ఉన్న వసతులు సరిపోక భక్తులు పార్కుల యందు ఫుట్పాతులపైనే పడుకుంటున్నారు. అధిక సంఖ్యలో భక్తులు శ్రీశైలం చేరుకోవడంతో దేవస్థాన అధికారులు కూడా ఏం చేయలేకపోతున్నారు క్యూలైన్ నందు ఉన్న భక్తులకు సౌకర్యార్థం అల్పాహారము బిస్కెట్లు పాలు దేవస్థానం వారు పంపిణీ చేస్తున్నారు సుమారు లక్ష మందికి పైగా భక్తులు స్వామి అమ్మవారిని దర్శించుకున్నారని అంచనా.

నేటి నుండి గ్రంధాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల కేంద్రంలోని శిరివెళ్ల గ్రంథాలయ శాఖలో నేడు సోమవారం 14-11-2022 నుండి గ్రంధాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి చౌరెడ్డి పేర్కొన్నారు.14 నుండి 20వరకు జరిగే వారోత్సవాలలోమహిళా దినోత్సవమి,పుస్తకం ప్రదర్శన, స్వాతంత్ర సమర యోధుల పరిచయం, జీవిత చరిత్ర, ప్రముఖులకు సన్మానం, విజేతలకు బహుమతులు ప్రధాన కార్యక్రమాలునిర్వహిస్తున్నట్లుగ్రంథాలయఅధికారి పేర్కొన్నారు.

రాష్ట్ర ఉపాధ్యక్షుడుకి ఘన సన్మానం

విశాలాంధ్ర - చాగల మర్రి : పట్టణానికి చెందిన ముల్లా శ్యాబుల్ను టిడిపి పట్టణ ఉపాధ్య క్షుడిగా ఎంపికైన సందర్భంగా తనను ఎంపిక చేసిన శుభ సందర్భంగా టిడిపి మైనారిటీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అన్సర్ బాష ను ఆదివారం ఘనంగా సన్మానించారు.స్థానిక టిడిపి కార్యాలయంలో అన్సర్బాషను శాలువ,గజమాలతో ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. అందరి సహకారంతో రానున్న ఎన్నికల్లో టిడిపి విజయానికి కృషి చేస్తామ న్నారు. టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తి నరసింహులు, కొలిమి ఉసేన్వళి,ఆలంసాగారిహ నీవ్,జెట్టి నాగరాజు, అమీర్, గఫార్,బషీర్, మాబులాల్, ఖాజారసూల్, కింగ్హుసేన్,ఇర్షాద్,జోహర్,అబ్దుల్లా,ఖాజా పాల్గొన్నారు.

యాగంటి క్షేత్రాన్ని దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్

విశాలాంధ్ర-నందికొట్కూరు : కార్తీక మాసం పురస్కరించుకొని నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి ఆదివారం ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాగంటి ఉమామహేశ్వరుని దర్శించుకోవడం జరిగింది. ఆలయ అర్చకులు ఆయనకు వేదమంత్రాల తో ఆశీర్వదించడం జరిగింది. అదేవిధంగా యాగంటి శైవ క్షేత్రంలో అగస్త్య పుష్కరిణి, కొలువుదీరిన బసవన్నను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ పూజా కార్యక్రమంలో జూపాడుబంగ్లా మండల కన్వీనర్ నాగార్జున రెడ్డి, వైసిపినాయకులు చింతవిజ్ఞి,శ్రీనివాసులు పాల్గొన్నారు.

అక్షర సమాజాన్ని ఆదరిద్దాం

విశాలాంధ్ర-వెలుగోడు : అక్షర సమాజం పుట్టిన నాటి నుండి గ్రంధాలు జీవన వికాసానికి, సామాజిక పురోగతికి సోపానాలు గా మారాయని గ్రంధాలయాధికారిని సుమలత అన్నారు. వెలుగోడు గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో 14 నుండి 20 తేదీ వరకు 55 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని , ఈకార్యక్రమాలను పాఠకులు, యువకులు, విద్యావేత్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

జగనన్న కాలనీల్లో అవినీతికి ఆస్కారమే లేదు... ప్రతిపక్షాలు రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : జగనన్న కాలనీలలో అవినీతి జరిగిందని పవన్ కళ్యాన్ అర్థం పర్థం లేని విమర్శలు చేస్తున్నారని, అయితే జగనన్న కాలనీలలో అవినీతికి ఆస్కారమే లేదని శాసనమండలి విప్ గంగుల ప్రభాకర్ రెడ్డి అన్నారు. స్థానిక కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశ ప్రధాని విశాఖపట్నం వచ్చి పలు ప్రాజెక్టులను శంకుస్థాపన చేయడం హర్షనీయమన్నారు. ఆ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో రాష్ట్ర అభివృద్ధి తమ ధ్యేయమని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి స్పష్టం చేశారన్నారు. రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర అభివృద్ధిని చేస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతూ ఉంటే టిడిపి, జనసేన పార్టీలు అభివృద్ధిపై రాద్ధాంతం చేస్తున్నారన్నారు. వారికి కనువిప్పు కలగకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్ర అభివృద్ధికి టిడిపి, జనసేన పార్టీలు సహకరించాలన్నారు. ఇప్పటంలో ఏదో జరిగిందన్నట్లు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దాడికి వెళుతున్నట్లుగా వెళ్లడం జరిగిందన్నారు. రాజకీయంగా ఎవరు మాట్లాడని భాషను జనసేన అధినేత మాట్లాడడం జరిగిందన్నారు. జగనన్న కాలనీలలో ఏదో అవినీతి జరిగిందని పవన్ కళ్యాణ్ అర్థంపర్థం లేని విమర్శలు చేస్తున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 21 లక్షల ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయని నిర్మాణం జరిగినంత వరకు లబ్ధిదారులకు అందవలసిన మొత్తాన్ని అందించడం జరుగుతుందన్నారు. గత తెదేపా హయాంలో జన్మభూమి కమిటీల ద్వారా ఎంతో అవినీతి జరిగిందని వైసీపీ ప్రభుత్వం వచ్చాక అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. రైల్వే జోన్ కోసం విశాఖపట్నంలో 106 కోట్లతో భవనాలు నిర్మాణం చేస్తున్నారన్నారు. ప్రతిపక్ష పార్టీలు అభివృద్ధిని ఆపాలని కంకణం కట్టుకొని రాద్ధాంతం చేస్తున్నారన్నారు. నిజంగా అక్రమాలు జరిగి ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకొని రావాలన్నారు. అభివృద్ధిలో ప్రతిపక్షాలు ప్రభుత్వానికి సహకరించాలన్నారు. ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరో తేల్చుకొని స్థితిలో టిడిపి, జనసేనలో ఉన్నాయన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్షాలు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి సహకరించాలని ఆయన సూచించారు. ఎంపిపి గజ్జల రాఘవేంద్రారెడ్డి, కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి, వైసిపి నాయకులు సుబ్బారెడ్డి, కాంట్రాక్టర్ నజీర్, చెన్నయ్య పాల్గొన్నారు.

జగనన్న ఇల్లు పేదలకు కన్నీళ్లు

విశాలాంధ్ర-బనగానపల్లె : పట్టణంలోని ఎస్సార్ బీసీ కాలువ పక్కన పేదల గృహాల కొరకు కేటాయించిన స్థలాన్ని జనసేన పార్టీ నాయకులు భాస్కర్ ఆధ్వర్యంలో సందర్శించి నిరసన తెలిపారు. భాస్కర్ మాట్లాడుతూ జగనన్న ఇల్లు పేదలకు కన్నీళ్లు కార్యక్రమం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం పేదలకు నిర్మించి ఇస్తున్న ఇల్లు ఎక్కడ పూర్తిస్థాయిలో నిర్మాణాలు కాకపోవడంతో వాటిని పరిశీలించి నిరసన తెలియజేయడం జరుగుతుందన్నారు. అన్ని చోట్ల కనీసం పునాదులైన పడ్డాయని బనగానపల్లె పట్టణంలో నిర్మాణాలు ఇంకా చేపట్టలేదని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి ఉచితంగా ఇల్లు నిర్మిస్తానని చెప్పారని అధికారంలోకి వచ్చిన తర్వాత ఇల్లు నిర్మాణం చేపట్ట కపోవడం శోచనీయమని అన్నారు. కొలిమిగుండ్ల మండల నాయకులు పెద్ద య్య, పృధ్వి, అవుకు మండల నాయకులు అజిత్ రెడ్డి, జనార్దన్ జనసైని కులు కిరణ్ రెడ్డి,అల్లాబకాష్, సందీప్,కిట్టు, మద్దిలేటి,రామాంజి,భాష పాల్గొన్నారు.

వివాహ వేడుకకు హాజరైన మాజీ ఎమ్మెల్యే బుడ్డా

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్ : పట్టణంలోని ఎంఎం ఫంక్షన్ హాల్లో జరిగిన ఆత్మకూరు పట్టణ టీడీపీ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఫ్రూట్ గౌస్ తమ్ముడు నిరంజన్ నిఖా మహోత్సవానికి శ్రీశైలం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. రాష్ట్ర హజ్ కమిటీ మాజీ చైర్మన్ మోమిన్ అహ్మద్ హుషాన్, టిడిపి నాయకులు శివరామరెడ్డి, అబ్దుల్లాపురం భాష, రామ్మూర్తి, నాగుర్ ఖాన్, పాల్గొన్నారు.

ఆర్ఎంపిలపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-డోన్ : వైద్యం పేరుతో దోపిడికి పాల్పడుతున్న ఆర్ ఎంపిలపై చర్యలు తీసుకోవాలని ఏఐవై ఎఫ్ మండల కార్యదర్శి రణత్ యాదవ్, మండల సహాయ కార్యదర్శి రంగస్వామి, నాయకులు దివాకర్, రవీంద్ర జాన్సన్లు అన్నారు. ఆదివారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ డోన్ పట్టణంలో మరియు,గ్రామీణ ప్రాంతాలలో వైద్యం పట్ల కనీస అవగాహనా లేని ప్రజల అమాయకతవని ఆసరాగా తీసుకొని ఆర్ యం. పి -డాక్టర్ లు స్పెషలిస్టు డాక్టర్లాగా అవతారం ఎత్తి ఒక మల్టీ స్పెషాలిటీ తరహాలోక్లినిక్ లను ఏర్పాటు చేసుకున్నారన్నారు. ఎవరైనా అనారోగ్యంతో వెళితే ప్రథమ చిస్తా చేసి ప్రభుత్వ హాస్పిటల్కు పంపియకుండా వచ్చిరాని వైద్యం చేస్తూ పేద ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు. చిన్న పిల్లలకు మరియు గర్భిణీ స్త్రీలకు సెలైన్ బాటిల్ పెడుతున్నారని, అధిక డోసులను కూడిన మెడిషన్స్ ఇస్తూ చిన్న పిల్లల గర్భిణీ స్త్రీల ప్రాణాలకు భవిషత్తులో హాని కలిగించేవిధంగా వైద్యం చేస్తున్నారని విమర్శించారు. తక్షణమే డ్రగ్ ఇన్స్పెక్టర్ వైద్యాధికారులు తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలోపెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

పట్టుబడిన వాహనాలు వేలం

విశాలాంధ్ర - అవుకు : పోలీస్ స్టేషన్లో ఎక్సైజ్ కేసులలో సీజ్ చేసిన మోటర్ వాహనాలను ఈ నెల 15న వేలంపాట నిర్వహిస్తున్నట్లు అవుకు ఎస్సై జగదీశ్వర్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి, డోన్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు అవుకు మండల పరిధిలో వివిధ కేసులలో పట్టుబడిన మోటార్ సైకిల్ 70, ఒక సుమో, ఒక ఆటో మొత్తం 72 వాహనాలను ఈనెల 15వ తేదీన అవుకు పోలీస్ స్టేషన్ నందు వేలంపాట నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అలాగే బనగానపల్లె పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో సీజ్ చేసిన 15 మోటార్ సైకిల్లు, ఒక కారు, ఒక మహేంద్ర బొలెరో, మూడు ఆటోలు మొత్తం 20వాహనాలను అవుకు పోలీస్ స్టేషన్ నందు వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.వేలంపాటలో పాల్గొనదలచిన వారు వేలంపాట అనంతరం వేలంలో పాడిన మొత్తం తో పాటు జీఎస్టీని కూడా చెల్లించాలని అన్నారు. వేలానికి ముందు ఐదు వేల రూపాయలు జమ చేసి నమోదు చేసుకున్న వారు మాత్రమే వేలంపాటలో పాల్గొనవలసి ఉంటుందని అన్నారు. ఈ అవకాశాన్ని మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుతున్నారు.

అంతర్జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : జంప్ రోప్ క్రీడలలో జాతీయ స్థాయిలో మంచి ప్రతిభ కనబరచి అంతర్జాతీయ స్థాయికి ఎంపిక అయిన పట్టణంలోని రామలక్ష్మి కొట్టాలకు చెందిన పగడాల బయన్న అనే విద్యార్థినిని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి ఆదివారం అభినందించారు.అనంతరం క్రీడాకారుడు బయన్నకు ప్రోత్సాహంగా 15వేల రూపాయల ఆర్థికసాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల మాట్లాడుతూ జంప్ రోప్ పోటీలలో అంతర్జాతీయ స్థాయిలో కూడా మంచి ప్రతిభ కనబరిచి ఆళ్లగడ్డకు పేరు తీసుకుని రావాలన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడలు పట్ల ఆసక్తి కనబరచాలన్నారు. కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి, గంగుల రామిరెడ్డి, నజీర్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరమును ప్రారంభించిన సర్పంచ్

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ అవరణంలో ఆదివారం బాలాజీ హాస్పిటల్ వారు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని సర్పంచ్ లక్కాకుల సాలమ్మ చంద్ర ప్రారంభించారు. ఆర్ సి ఓబులరెడ్డి వారి బాలాజీ హాస్పిటల్ ప్రధాన ఆర్థోపెడిక్ సర్జన్ బాలాజీ ఓబులరెడ్డి, స్త్రీ వ్యాధి నిపుణులు హరిప్రియ రెడ్డి మరియు కంటి వైద్య నిపుణులు ఆర్ సి ఓబులరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరానికి రోగుల నుండి విశేష స్పందన లభించింది, సుమారు 200 మంధి రోగులకు ఉచిత వైద్య సేవలు అందించడం తో పాటు ఉచితంగా మందులను పంపిణీ చేసినట్లు తెలిపారు. కీళ్లు,ఎముకలకు సంబంధించిన 90 మందికి మోకాలు ఎముకలు అరిగిపోవడంతో వారికి శస్త్ర చికిత్స అవసరమనీ, 80 మందికి కంటి శుక్ల శస్త్ర చికిత్స చేయించుకోవాలని సూచించినట్లు తెలిపారు. గ్రామీణ స్థాయి పేదలకు కార్పొరేట్ వైద్య సేవలు ఉచితంగా అందించాలన్న సదుద్దేశంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రముఖ వైద్య నిపుణులు ఆర్ బాలాజీ ఓబులరెడ్డి పేర్కొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు

www.visalaandhra.com

కర్నూలు, సోమవారం 14, నవంబర్ 2022

జిల్లాలోని పత్తి రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-కోడుమూరు : జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లోని రైతులు నాసిరకం నకిలీ పత్తి విత్తనాల కారణంగా భారీస్థాయిలో మోసపోయి ఆర్థికంగా నష్టపోయిన రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలనిఏపీ రైతు సంఘంజిల్లా కార్యదర్శి జగన్నాథం డిమాండ్ చేశారు. సిపిఐ,ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం కోడుమూరు పట్టణ శివారులోని పంటల పరిశీలనలో భాగంగారైతు వీరప్ప,ముద్దేశ్వర్ తదితరుల పొలాల్లో పత్తి పంటలను పరిశీలించారు.జగన్నాథం మాట్లాడుతూ ప్రభుత్వ యంత్రాంగం చెప్పిన లెక్కల ప్రకారం జిల్లాలో దాదాపుగా లక్ష ఎకరాల్లో రైతులు పత్తి పంటలు వేశారని, ఎకరాకు రూ.70వేలు వరకు పెట్టుబడి పెట్టారని చెప్పారు.ఈ ఏడాది వర్షాలు సకాలంలో వచ్చినా, పంటలు బాగా ఏపుగా పెరిగినా కానీ నాసిరకం నాణ్యత లేని పత్తి విత్తనాల కారణంగా రైతాంగం ఆశించిన స్థాయిలో కాయలు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.మల్టీ నేషనల్ కంపెనీల విత్తనాలు సైతం నకిలీగా మారాయని,రకరకాల పేర్లతో నాసిరకం విత్తనాలను రైతులకు అందించి రైతులను దగా చేస్తున్నా, వ్యవసాయాధికారుల తోపాటు ప్రభుత్వ యంత్రాంగం మొత్తం కూడా ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.కంపెనీలతో ప్రభుత్వ అధికారులు కుమ్మక్కై రైతాంగాన్ని నట్టేట ముంచుతూ దోచుకుంటున్నారని పేర్కొన్నారు. వ్యవసాయ అధికారులు దెబ్బతిన్న పంటలను వాతావర ణంపై నెట్టి చేతులు దులుపుకుంటారని ఎద్దేవా చేశారు. ఏ ఒక్క అధికారులు పత్తి పంటను పరిశీలించి,పంటలు దెబ్బతిన్న తీరును ఎవరైనా పరిశీలించారా అని ప్రశ్నించారు.దెబ్బతిన్న రైతాంగాన్ని తక్షణమే ఆదుకోకపోతే భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఎపి రైతుసంఘం,సిపిఐనాయకులు రాజు,డ్రైవర్స్ అసోసియేషన్ నాయకులు రాముడు,రైతులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - బ్యూరో కర్నూలు : ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ కర్నూలు నియోజకవర్గ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. ఆదివారం నగరంలోని 48వ వార్డు పరిధిలోని రోజా దర్గా సమీపంలో షేర్ షా సూరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టిజి భరత్ వైద్యశిబిరం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు ఇలాంటి వైద్య శిబిరాల్లో తమ ఆరోగ్యానికి సంబంధించిన పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఆరోగ్యం పట్ల ఎవ్వరూ నిర్లక్ష్యంగా ఉండకూడదన్నారు. ఉచిత వైద్యశిబిరం ఏర్పాటుచేసి ప్రజాసేవ చేస్తున్న షేర్ షా సూరి చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులను భరత్ అభినందించారు. ఈ వైద్యశిబిరంలో 300 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ఛైర్మన్ మస్సూర్ అలీఖాన్, శాంతిరాం కంటి వైద్యశాల ప్రతినిధులు సర్దాజ్ ఖాద్రి, దిలీప్ కుమార్, తేజశ్రీ, ట్రస్టు సభ్యులు ఖాన్ బ్రదర్స్, సద్దాం, రఫిక్, వారీష్, సిరాజ్ పాల్గొన్నారు.

మూడేళ్ళుగా అప్పులబారిన ఉల్లి రైతు

విశాలాంధ్ర - దేవనకొండ : లక్షలాది రూపాయలు పెట్టి సాగు చేస్తే రైతుకు 'ఉల్లి'కిపాటు తప్పలేదు. ఉల్లి పంట సాగు ఆది నుండి పంట చివరి వరకు పెట్టుబడి పెట్టనిదే పంట చేతికి రాదు. రేయింబవ్వళ్ళు కష్టించి పంట సంరక్షణకు రైతుపడే యాతన ఎరువుల దుకాణదారులకు, పంట చేతికొచ్చాక మార్కెట్‌కు తీసుకెళ్తే అప్పుచ్చిన దళారులకు తెలుసు.పెట్టుబడులు రెండితలుగా పెరిగాయి.వ్యవసాయ జూదంలో ఏమి పెరిగిన రైతు ఆశ మాత్రం చావదు.గత మూడేళ్ళుగా పుడమిని నమ్మి పంట పండిస్తే మార్కెట్‌కు తీసుకెళ్ళి ఒట్టి చేతు లతో ఇంటికోచ్చాక తను తన కుటుంబ సభ్యుల రోదన వర్ణించేందుకు కుడా నోట మాట రాని పరిస్థితి ఉల్లి రైతులది.గత మూడేళ్ళుగా ఉల్లి రైతుకి మద్దతు ధర అందని ద్రాక్షగానే మారింది.ప్రభుత్వాల ప్రోత్సహాకం ఉందోలేదో అర్థం కాక పండించిన పంటను ఏక్కడో హైదరాబాద్,గుడెం,కర్నూలు తదితర ప్రాంతాలలో పంటను తీసుకెళ్ళిన చార్జీలకు డబ్బులు లేక అప్పుతో ఇంటిముఖం పట్టిన సందర్భలెన్నో.ఎకరాకు రూ.లక్ష వరకు పెట్టిబడి పెడితే ధర పతనంతో పంటను పొలంలోనే దున్నెసిన ఘటనలు సైతం అనేకం.గత మూడేళ్ళుగా పెట్టు బడులు వెళ్ళక ఉల్లిని నమ్మి రైతు అప్పుల ఊబిలో కురుకపోయి వచ్చె ఏడాది పంట సాగుకు అసక్తి చూపని పరిస్థితి. భవిష్యత్‌లో ఉల్లి పంట సాగుకు ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోకపోతే ప్రభుత్వా లకు, ప్రజలకు 'ఉల్లి'కి పాటు తప్పదేమోనని సాగుచేసే రైతులు అంటున్నారు.

చార్జీలకు అప్పు చేసి గ్రామానికి వచ్చా. ఉలవల లక్ష్మన్న రైతు కరిడికొండ. లక్ష పెట్టుబడి పెట్టి ఎకరా ఉల్లి సాగు చేస్తే పంటను గుడెంకు తీసుకెళ్తే ధర రూ.600 మాత్రామే పలకడంతో చెప్పకుండా గ్రామా నికి చేరుకున్నట్లు ఇంట్లో తెలిసి కుటుంబ సభ్యుల మౌనరోదన వర్ణించలేనతంగా ఉందన్నారు.గతేడాది మిరప,అప్పుల ఊబిలో కురుకుపోయిన్నట్లు అవేధన వ్యక్తం చేశాడు.

ఉల్లి రైతులకు లక్ష పరిహారం ఇవ్వాలి. జగదీష్ రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి.ఈ ఏడాది ఉల్లి రైతుని ప్రకృతి ,ప్రభుత్వాలు నట్టేల ముంచాయన్నారు.లక్షలాది రూపాయాలు పెట్టి పంటను సాగు చేస్తే కనీసం పెట్టుబడులు కుడా రాకపోగా అప్పుల బారిన పడి ఆత్మహత్యులు తేసుకోనే పరిస్థితి దాపరించిదని ప్రభుత్వం ఉల్లి సాగు చేసిన ప్రతి రైతుకు రూ.లక్ష నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పశువులకు లంపి స్కిన్ టీకాలు

విశాలాంధ్ర-ఆస్పరి : మండల పరిధిలో లంపి స్కిన్ వైరస్ కలకలం రేపు తోంది. అప్రమ త్తమైన పశువైద్య అధికారులు వ్యాధి నివారణ టీకాలు వేస్తున్నారు. అందులో భాగంగానే ఆదివారం చిరుమాను దొడ్డి గ్రామం లో లంపి స్కిన్ వ్యాధి నివారణ టీకాలు వేసి, వ్యాధి పట్ల రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం పశువైద్యాధికారి అశోక్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో దాదాపుగా 200 పశువులకు లంపి స్కిన్ వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగిందని, అలాగే 50పశువులకు గర్భ సంబంధించిన వ్యాధులకు చికిత్స, దూడలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగిందన్నారు. నాలుగు నెలలు నిండిన పశువులకు తప్పకుండా టీకాలు వేయించాలని సూచించారు. వ్యాధి లక్షణాలు కనిపిస్తే వైద్యులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుంకర ఉమాదేవి, మాజీ సర్పంచ్ రామాంజనేయులు, లైవ్ స్టాక్ అసిస్టెంట్లు మహానంది, మాలిక్ భాష, ఏ హెచ్ ఎల్ లు వినోద్, సతీష్, ఉరుకుంద నాయుడు, సిబ్బంది వీరేష్, రైతులు పాల్గొన్నారు.

పురుగుల మందు సేవించి గృహిణి మృతి

విశాలాంధ్ర-గూడూరు : గూడూరు మండలం కె.నాగలాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని బూడిదపాడు గ్రామం చెందిన గొల్ల జయలక్ష్మి(25) ఆదివారం పొలంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. కే. నాగలాపురం పోలీస్ స్టేషన్ ఎస్ఐ సోమ్లా నాయక్ తెలిపిన సమాచారం మేరకు.. బూడిదపాడు గ్రామానికి చెందిన గొల్ల సోమచంద్రశేఖర్ కు విజయలక్ష్మి కి గత ఎనిమిది సంవత్సరాల క్రితం వివాహమైంది. వీరికి ఆరు సంవత్సరాల వయసు గల కొడుకు, రెండు సంవత్సరాల కూతురు కలదు. భర్త సోమచంద్రశేఖర్,మామ సోమన్న, ఆడపడుచు పార్వతి వేధింపుల కారణంగానే విజయలక్ష్మి పురుగుల మందుకు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లుగా మృతురాలి తండ్రి మద్దిలేటి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లుగా తెలిపారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లుగా కే.నాగలాపురం పోలీస్ స్టేషన్ ఎస్సై తెలిపారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన

విశాలాంధ్ర-ఆస్పరి : మండల పరిధిలోని కారుమంచి గ్రామంలో శాంతిరాం లేజర్ కంటి వైద్యశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ముందుగా ఎంపీపీ సుంకర ఉమాదేవి భర్త వైకాపా మాజీ మండల కన్వీనర్ సుంకర రామాంజనేయులు చేతులు మీదుగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో కంటి జబ్బులతో బాధపడుతున్న వారికి ఇలాంటి శిబిరాలు ఎంత దోహదపడతాయని కొనియాడారు. కంటి జబ్బులు ఉన్న నిరుపేదలు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం శాంతిరాం లేజర్ కంటి వైద్యశాల డాక్టర్ సుదర్శనం మాట్లాడుతూ కంటి శుక్లంతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఆపరేషన్ అవసరమైన వారిని ఈరోజు హాస్పిటల్ కి తీసుకెళ్తామన్నారు. ఈ శిబిరంలో సుమారు 100 మందికి పైగా కంటికి సంబంధించిన రోగులు హాజరు కాగా, వారిలో 23 మందిని ఆపరేషన్లకు రెఫర్ చేసినట్లు నిర్వాహకులు సోమశేఖర్, నరసప్పలు తెలిపారు. ఆపరేషన్ కు ఎంపికైన వారికి ఉచిత బస్సు సౌకర్యం, భోజన వసతి సౌకర్యాలు, కల్పించి ఆపరేషన్ అనంతరం వారిని తమ తమ ఇండ్లకు ఉచితంగా చేరుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి, కౌమిట్లయ్య, వైస్ ఎంపీపీ చంద్రకళ, రాజన్న గౌడ్, ఆంజినయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

విశాలాంధ్ర-వెల్దుర్తి రూరల్ : మండల పరిధిలోని కాసాపురం గ్రామానికి చెందిన కురువ లక్ష్మమ్మ వయసు(70) భర్త పేరు వెంకటస్వామి గత ఐదు సంవత్సరాల నుంచి ఆయాసం,రక్తహీనత కడుపునొప్పితో,తరచూ బాధపడుతుండేది 10,11,2022,వ తేదీ గురువారం మధ్యాహ్నం సుమారు 12 గ0టలకి ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి పొలానికి ఉపయోగించే పురుగుల మందు తాగింది, చికిత్స నిమిత్తం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో తరలించగా చికిత్స పొందుతూ కోల్కోలేక ఆదివారం మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. లక్ష్మమ్మ మనవడైన అయ్యస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామమోహన్ రెడ్డి తెలిపారు.

ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్లు

విశాలాంధ్ర-హొళగుంద : మండలంలోని నేరనికి ప్రాథమిక పాఠశాలలో దాదాపు 300 మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు. పాఠశాలకు మంజూరైన నాడు నేడు పథకం ద్వారా విద్యుత్ వైరింగ్ పనులను అధికారులు చేపట్టారు. అయితే విద్యుత్ ఆరా మరి కలు పనులు సక్రమంగా జరగగా నాసిరకంగా పనులు జరగడం వల్ల విద్యుత్ వైర్లు వేలాడుతున్నాయి. ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్లువేలాడుతున్నప్పటికీ విద్యార్థులు అలాగే రాకపోకలు చేస్తున్నారు దీనివల్ల ప్రజలు భయాందోళన చెందారు విద్యుత్ వైర్లను సక్రమంగా అమర్చడకుండా అధికారులు నిర్లక్ష్యంగా వదిలి వేయడం వల్ల ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు దిక్కు అని ప్రజలు ఆరోపించారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని విద్యుత్ వైర్లను సక్రమంగా అమర్చి విద్యార్థుల ప్రాణాలకు ముప్పు లేకుండా చూడాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

143 జీవోలో ఎంఎన్ఓ క్యాడర్‌ను చేర్చాలి

విశాలాంధ్ర - కర్నూలు : పిహెచ్ సి కేంద్రాలలో 14మంది వైద్య సిబ్బంది ఉండాలని 143 జీవో తెచ్చిన ప్రభుత్వం అందులో ఎంఎన్ఓ క్యాడర్‌ను చూపించకపోవడం దారుణం మని ఏఐటీయూసీ. జిల్లా కార్యదర్శి మునెప్ప ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎస్.మునెప్ప మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అమలు చేయబోతున్న 143 జీవోలో పిహెచ్ సి. కేంద్రాలలో శాంక్షన్ పోస్ట్ ఉన్న ఎమ్ ఎన్ ఓ లను చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు.అక్టోబర్ 2020 నుండి జూన్ 2021 వరకు 40 మంది. ఎంఎన్ఒలకు పెండింగ్లో ఉన్న 9 నెలల వేతనాల ను తక్షణమే మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఉద్యోగంలో చేరి రెండు సంవత్సరాలు దాటిపోతున్న వేతనాల సమస్య మాత్రం పరిష్కారం కావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఎంఎన్ఓ ఎఫ్ ఎన్ ఓ ఎస్ఏ డబ్ల్యూ లకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఈఎస్ఐ కార్డులు జాబ్ చార్ట్ ఇవ్వాలని లేని పక్షంలో ఆందోళన తప్పదని ఆయన హెచ్చరించారు ఈ సమావేశంలో శివప్రసాద్, రామదాసు, వినోద్,గోపాల్‌రెడ్డి,చంద్రశేఖర్, నందీష్, అరుణ జ్యోతి, పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్ వేధింపుల నుండి కాపాడండి

విశాలాంధ్ర - పత్తికొండ : నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండ పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఉమా కుమారి వేధింపుల నుండి తమను కాపాడాలని పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది విలేకరుల ఎదుట వాపోయారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో దాదాపుగా 600మంది విద్యార్థి నీలు విద్యను అభ్యసిస్తున్నారు. ఈ పాఠశాలలో ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహిస్తున్న ఉమా కుమారి కింది స్థాయి సిబ్బంది పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ వారిని వేధింపులకు గురి చేస్తుండడంతో, బాధితులు విలేకరుల ఎదుట తమ గోడు చెప్పుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో ప్రతిరోజు తాము నిర్వహిస్తున్న విధుల కు ప్రిన్సిపాల్ ఉమా కుమారి ఏదో ఒక సాకు వెతుక్కొని, తరచూ మమ్మల్ని వేధింపులకు గురి చేస్తూ మా ఆత్మ అభిమానాన్ని దెబ్బతీస్తున్నారని వాపోయారు. గత రెండు రోజుల క్రిందట పాఠశాలలో వర్కర్ గా విధులు నిర్వహిస్తున్న ఓ మహిళ స్పృహ తప్పి కింద పడిపోతే, ప్రిన్సిపాల్ తనకు ఏమి పట్టనట్లు వ్యవహరించడమే కాకుండా, ఆ మహిళ పట్ల ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ నీకు ఇష్టం ఉంటే ఇక్కడ పని చెయ్, లేదంటే నీకు దిక్కు ఉండే చోట చెప్పుకో అంటూ హుకుం జారీ చేయడం జరిగిందని బాధిత మహిళ పేర్కొన్నారు. సంబంధిత జిల్లా అధికారులు ప్రిన్సిపాల్ వేధింపుల నుండి తమకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

కర్నూలు ఎమ్మెల్యేకు వినతిపత్రం

విశాలాంధ్ర - కర్నూలు : మెడికల్ కాలేజీ మసీదు ముందు ఉన్న షాపులను తీసివేసి వారికి ప్రత్యామ్నాయం చూపించి రోడ్డు వెయాలని. 'ఇన్సాఫ్ కమిటీ నాయకులు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్‌కి విజ్ఞప్తి చేశారు. ఆదివారం వినతిపత్రం అందచేశారు. కర్నూలు నగరంలో రోజురోజుకు ట్రాఫిక్ పెరుగుతూ ఉన్నదని,నగరం దినదినాభివృద్ధి చెందుతూ ఉన్నది వాహనాల సంఖ్య పెరుగుతున్నది దీనికి అనుగుణంగారోడ్లు వెడల్పు చేయాలన్నారు.రాజ్ విహార సెంటర్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ప్రధానమైన రహదారి ఈ దారిలోనే రాయలసీమకు ముఖద్వారమైన ప్రధానమైన పెద్ద ఆసుపత్రి ఉన్నది రోజుకు వేల సంఖ్యలో పేషెంట్లు వస్తూ ఉంటారు అంబులెన్సు వస్తూ ఉంటాయి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఈ రోడ్డు యందు ఉన్నది. మెడికల్ కాలేజీ ముందు ఉన్న షాపు యజమాను లకు ప్రత్యామ్నాయం చూపించి షాపులు తీసివేసి రోడ్డు వెడల్పు చేయవలసి ఒదిగా విజ్ఞప్తి చేస్తున్నాము అభివందనములతో ఇన్సాఫ్ కమిటీ ఎస్ ఎన్ రసూల్ ఇన్సాఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ అన్వర్‌భాష ఇన్సాఫ్ నగర కార్యదర్శి ఫక్రుద్దీన్ సిటీ అధ్యక్షులు మహమ్మద్ ఉపాధ్యక్షులు.అలీ సాహెబ్ నగర సహాయ కార్యదర్శిసోను.నగర నాయకులువినతిపత్రం ఇవ్వడంలో పాల్గొనడం జరిగింది.

నీటిని బంద్ చేస్తే కార్యాలయాన్ని ముట్టడిస్తాం

విశాలాంధ్ర - దేవనకొండ రూరల్ : హంద్రీనీవా ప్రధాన కాలువకు పదేపదే నీటి సరఫరాను నిలుపుదల చేస్తే రైతాంగంతో పెద్దఎత్తున హంద్రీ నీవాఎస్సీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. రామకృష్ణ హెచ్చరించారు. ఆదివారం నాడు హంద్రీనీవా ప్రధాన కాలువకు గత మూడు రోజులుగా నీటి సరఫరాను బంద్ చేయడన్ని నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం దేవనకొండ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ నందు రాస్తా రోకో కార్యక్రమాన్ని నిర్వహించారు రైతు సంఘం మండల సీనియర్ నాయ కులు శ్రీరాములు అధ్యక్షతన రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి. వీరశేఖర్ లు మాట్లాడుతూ గత 20 రోజుల వ్యవధిలోనే హంద్రీనీవా ప్రధాన కాలుకు నీటిని రెండవసారి నిలపుదల చేశారని దీనివలన హంద్రీనీవా నీటి ఆధారంతో సాగు చేసుకున్న వందల ఎకరాల పంటలు వేసిన రైతాంగం తీవ్రంగా నష్టపోతుందని వెంటనే ప్రధాన కాలువ నీటిని విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు హంద్రీనీవా కాలువ కరెంటు బిల్లుల నిర్వహణలో కాంట్రాక్టర్కు బిల్లులు చెల్లించలేదని నెపంతో పదేపదే నీటి సరఫరాను బంద్ చేయడం సరికాదని దీనివల్ల రైతాంగం తీవ్ర ఇబ్బందులు తీవ్ర నష్టాన్ని గురవుతుందని విమర్శించారు హంద్రీనీవా నిర్వహణకు సంబంధించిన పెండింగ్ బిల్లులు వెంటనే కాంట్రాక్టర్కు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. వేలకోట్ల రూపాయలు పప్పు బెల్లాల మాదిరి పంచి పెడుతున్న రాష్ట్ర ప్రభుత్వం రైతుల దగ్గరకు వచ్చేసరికి మొండి చేయి చూపిస్తుందని వారు విమర్శించారు,ఇప్పటికే హంద్రీనీవా కింద వేరుశనగ మిరప పత్తి తదితర వాణిజ్య పంటలతో పాటు అనేక రకాలైన కూరగాయ పంటలు కూడా వేసుకున్నారని వీటన్నిటికీ నీరు లేక ఎండిపోయే పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు ,వేరుశనగ విత్తన దశలోనూ మొలకెత్తి దశలో ఉందనీ ఇప్పుడు నీటిని బంద్ చేయడం బాధ్యతారాహిత్యం అని, ఎటువంటి ముందస్తు హెచ్చరికలు లేకుండా నీటి సరఫరా బంద్ చేయరాదని పేర్కొన్నారు జిల్లాలో హంద్రీనీవా సాగు కింద 80 వేల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలన్న ప్రభుత్వ లక్ష్యం అడుగంటి పోతున్నదని మొక్కుబడిగా ప్రధాన కాలువకు నిలువ వదిలి పంటకాలకు నీళ్ల వదలడం లేదని విమర్శించారు అదేవిధంగా పందికొన రిజర్వాయర్ కెపాసిటీని పెంచి కుడి ఎడమ కాలువల ద్వారా ప్రభుత్వం నిర్దేశించుకున్న 65వేల ఎకరాలకు సాగు నీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు పంట కాల్వల నిర్మాణం వెంటనే చేపట్టాలని వారు కోరారు ప్రభుత్వం హంద్రీనీవా ప్రధాన కాలువకు నీటిని పదేపదే బంద్ చేస్తే కర్నూల్లోని హంద్రీనీవా ప్రధాన కార్యాలయం అయినా ఎస్సీ కార్యాలయాన్ని రైతులతో కలిసి ముట్టడిస్తామన వారు హెచ్చరించారు. పందికొనరిజర్వాయర్‌లో నీరు ఖాళీ రైతు సంఘం జిల్లా సహాయకార్యదర్శి రంగారెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు దస్తగిరి. సిఐటియు మండల కార్యదర్శి అశోక్ వ్యవసాయ కార్మిక సంఘంనాయకులునగేష్‌యూసుఫ్.భాషా.మహేంద్ర.రాముడు. రాయుడు. బండ్లయ్య. వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - క్రిష్ణగిరి : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన విజయవంతం చేయాలని పత్తికొండ టిడిపి ఇన్చార్జి కేఈ శ్యాం బాబు అన్నారు. ఆదివారం తమ సొంత గ్రామమైన కంబలపాడులో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా ఈనెల 16న పత్తికొండకు రానున్నాడని ఆయన తెలిపారు. చంద్రబాబు నాయుడు రోడ్ షోను జయప్రదం చేయాలని ఆయన అన్నారు. ఈ రోడ్ షోలో పార్టీ విధివిధానాలను తెలియజేస్తూ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తెలియజేస్తాడు అన్నారు. వైయస్సార్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ఎండగడుతూ రానున్న ఎన్నికల్లో టిడిపి పార్టీ విజయం సాధిస్తుందని ఆయన అన్నారు. టిడిపి పార్టీ బలోపేతానికి అందరూ సైనికుల కలిసికట్టుగా కృషి చేయాలని ఆయన తెలిపారు. మండల టిడిపి కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి రోడ్ షోను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హై స్కూల్ ముందున్న కల్వర్టుకు భద్రత కరువు

విశాలాంధ్ర-హొళగుంద : జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధాన గేటు ముందు నిర్మించిన కల్వర్టుకు ఇరువైపుల గోడ లేక విద్యార్థులకు భద్రతా కరువైందని ప్రజలు ఆరోపించారు. హై స్కూల్ ప్రధాన గేటు ముందుమారెమ్మ వంక లో వర్షం నీరు మురికి నీరు నిండుగా ప్రవహిస్తాయి. వంకాపై చిన్న పాటి కల్వర్టును అధికారులు నిర్మించారు అయితే ఇరువైపులా గోడ లేకపోవడంతో విద్యార్థులు ప్రమాదవశాత్తు వంకలో పడితే ఎవరు బాధ్యులంటూ ప్రజలు అధికారులను ప్రశ్నించారు. వంకలో విషపురుగులు పట్టపగలే తిరుగుతున్నాయని ప్రజలు వాపోయారు కల్వర్టు ఇరువైపులా గోడలు లేకపోవడంతో విద్యార్థులు సైకిళ్ళు దిశాక వాహనాలపై తిరుగు తూ కింద పడిపోతే మరణమే గతి అని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని కల్వర్టు ఇరువైపులా గోడలు నిర్మించి విద్యార్థుల రాకపోకలకు భద్రత కల్పించాలని తల్లిదండ్రులు ప్రజలు విద్యార్థి సంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు.

ముమ్మరంగా కొనసాగుతున్న వరి కోతలు

విశాలాంధ్ర - హొళగుంద : మండలంలో ప్రవహించే తుంగభద్ర దిగువ కాలువ కింద ఆయకట్టు పంటల్లో వేసిన వరి పంట కోతల పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి ముందస్తుగా కాలువకు నీరు రావడంతో పాటు సమృద్ధిగా వర్షాలు కురవడంతో వరి పంట ఆశించిన స్థాయికి దిగుబడి పెరిగిందని ఆయకట్టు రైతులు ఆదివారం తెలిపారు. కోత దశలో ఉన్న వరి పంట కోసం రైతులు టైర్ల మిషన్లు చైన్ల మిషన్ల ద్వారా వరి కోతను కోస్తున్నారు. వరి కోత మిషన్లను గంటకు 2000 రూపాయల ప్రకారంగా బాడుగకు తీసుకొని వరి కోతను కోస్తున్నాముని రైతులు తెలిపారు వరికి ధరలు ఆశాజనకంగా ఉండడంతో రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు అలాగే వరిగడ్డికి కూడా గిరాకీ పెరిగింది ముందస్తుగా పశువుల యజమానులు వరి గడ్డిని కొనుగోలు చేసి నిల్వ ఉంచుకుంటున్నారు. వరికి గిట్టుబాటు ధర కల్పించాలని అలాగే వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని రైతులు డిమాండ్ చేశారు. కోసిన వరి ధాన్యాన్ని స్థానిక వ్యాపారులకే అమ్ముతున్నామని లేకపోతే సిరుగుప్ప బళ్ళారి తదితర ప్రాంతాలకు తీసుకువెళ్లి అమ్ముకుంటు న్నామని రైతులు తెలిపారు. మూడు రోజులపాటు అధిక వర్షాలు ఉన్నాయంటూ వాతావరణ శాఖ అధికారులు తెలపడంతో వరి కోత మిషన్లకు భారీ డిమాండ్ పెరిగింది. వర్షం వస్తే వరి ధాన్యాలు తడిచి తీవ్రంగా నష్టపోతామని రైతులు ఆరోపించారు కోసిన వరి ధాన్యాన్ని ర క్షించుకోవడానికి తాడుపార్లు కప్పి పంట రక్షణ చేసుకుంటున్నా మని రైతులు గోపాల్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు ఎల్ ఎల్సి దిగువ కాలువకు వేసవి పంటకు సాగునీరు అందించా లని మండల ంలోని రైతులు డిమాండ్ చేశారు. ఎల్.ఎల్.సి దిగువ కాలువతోపాటు చెరువు లు బోరుబావుల కింద పండించిన వరి పంటల కోత కోసం రైతులు బిజీగా కనిపిస్తు న్నారు. స్థానికంగా కాక ఆంధ్ర కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల నుండి భారీగా వరి కోత మిషన్లు వచ్చాయి వరి కోత మిషన్ల బ్రోకర్లు గంటకో రేటు పెంచి అధికంగా డబ్బులు దండుకుంటు న్నట్లు ఆయకట్టు రైతులు రైతు సంఘం నాయకులు ఆరోపించారు. ప్రభుత్వమే నిర్ణీత ధరను నిర్ణయించి ప్రభుత్వం వరి కోత మిషన్లను పంపిణీచేయాలని ప్రజలు రైతులు డిమాండ్ చేశారు.

ఆర్.ఎం.పి డాక్టర్ పై దాడి

విశాలాంధ్ర - వెల్దుర్తి రూరల్ : మండల పరిధిలోని రామళ్లకోట గ్రామానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్‌గా ప్రాక్టీస్ చేస్తున్న సద్దాం హుస్సేన్ ను బోయపేటకు చెందిన చింతకాయల శేఖర్ అనే వ్యక్తికి అనారోగ్యం సరిగా లేనందువలన ఫోన్ చెయ్యగా ఆర్.ఎం.పి డాక్టర్ అతని ఇంటికి వెళ్లి టాబ్లెట్లు ఇచ్చి తిరిగి వస్తుండగా బోయపేటకి చెందిన మనోహర్, చింతకాయల రాజు, మహేంద్ర, శేఖర్, మనోజ్, వ్యక్తులు ఆర్.ఎం.పి డాక్టర్ పై దాడి చేశారని పాత గొడవలు మనసులో పెట్టుకొని అతనిని కొట్టారని తర్వాత ఇద్దరు గొడవపడ్డారని ఇరు వర్గాల ఇచ్చిన ఫిర్యాదు పై కేసులు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్సై రామమోహన్ రెడ్డి తెలిపారు.

తాగునీటి ట్యాంకు శుభ్రం

విశాలాంధ్ర-పెద్దకడబూరు : మండల పరిధిలోని కల్లుకుంట గ్రామంలో ఆది వారం గ్రామ సర్పంచ్ ఇస్మా యిల్ ఆధ్వర్యంలో తాగునీటి ట్యాంకును శుభ్రం చేయిం చారు. ప్రతినెల ట్యాంకును శుభ్రం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గ్రామంలో ప్రజల తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజల సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు.

నాయిబ్రాహ్మణ కోశాధికారి అనారోగ్యంతో మృతి



విశాలాంధ్ర - దేవనకొండ రూరల్ : దేవనకొండ మండల నాయి బ్రాహ్మణ సంఘం కోశాధికారి మరియు ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ టౌన్ ప్రెసిడెంట్ మంగలి గోపాల్(47)ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు ఆయన గత కొంతకాలంగా కాలంగా తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడే వాడని తెలిపారు.ఈయన గత 25 ఏళ్లుగా అజంతా హెయిర్ స్టైల్ పేరుతో దేవనకొండ గ్రామంలో సెలూన్ నిర్వహిస్తూ గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల పల్లెప్రజలలో మంచి పేరు ప్రఖ్యాతులు గడించారు. ఈయనకు భార్య, ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు.మాజీ ఎమ్మెల్యే, ఆలూరు టీడీపీ నియోజకవర్గ బాధ్యులు శ్రీమతి కోట్ల సుజాతమ్మ,సీపీఐ మండల కార్యదర్శి నరసారావు మృతదేహానికి నివాళులు అర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బండి గింజల రంగన్న మలకన్న . రాజా సాహెబ్. మస్తాన్. బండ్లయ్య. రహిమాన్ తదితరులు పాల్గొన్నారు.

యాక్షన్ ప్యాక్డ్ కంటెంట్ తో త్రినయని

విశాలాంధ్ర - కర్నూలు : జీ తెలుగులో ప్రసారమయ్యే సీరియల్స్‌లో అత్యధిక రేటింగ్ వచ్చే సీరియల్ త్రినయని ఇకపై యాక్షన్ ప్యాక్డ్ కంటెంట్ తో ప్రేక్షకుల ముందుకు రానుందని జీ తెలుగు ప్రాంతీయ ప్రతినిధి చెప్పారు. నవంబర్ 14 నుంచి ప్రసారమయ్యే ఎపిసోడ్స్ లో ట్విస్ట్‌లు, కథని మలుపు తిప్పే కీలక సన్నివేశాలు ఉన్నాయన్నారు. అత్యంత విలువైన నాగమణిని తిరిగి పొందేందుకు నయని చేసే ప్రయత్నాలు, మరోవైపు కాశీ,వల్లభ మధ్య జరగబోయేవి విశాల్ గమనించడం, నాగ మణి అదృశ్యం వెనుక ఉన్న నిజాన్ని కనుక్కోవాలని ప్రయత్నాలు చేయడం లాంటివి ప్రేక్షకులను సంభ్రమాశ్చర్యాలకు గురి చేశాయన్నారు. నాగుల చవితి నాడు నయని పూజ చేస్తూనే నాగమణి ఎక్కడ ఉందా అని వెతుకుతూనే నాగమణి జాడ తెలుసుకునేందుకు ప్రమాదకరమైన పాము గుహలోకి కూడా వెళ్తుందన్నారు. అక్కడే ఆమె తనకు సంబంధించిన ఒక కీలకమైన నిజాన్ని తెలుసుకుంటుందని,ఆనిజాలు తెలియాలంటే త్రినయని సీరియల్ రాబోయే ఎపిసోడ్స్‌ని మిస్ కాకుండా చూడాల్సిందేనన్నారు.

లంపి వైరస్ లక్షణాలతో ఆవు దూడ మృతి

విశాలాంధ్ర-క్రిష్ణగిరి : లంపి వైరస్ లక్షణాలతో ఆవు దూడ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని పెనుమాడ గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. మండలంలో లంపి వైరస్ సోకి చాలా పశువులు మృతి చెందిన సంఘటన లేకపోలేదు అంతలోనే పెనుమడ గ్రామానికి చెందిన రైతు మంగళి పెద్ద అల్లి సాహెబ్ ఆవు దూడ గత రెండు రోజుల నుంచి వైరస్ లక్షణాలతో ఉందని రైతు తెలిపారు. ఆవుదూడను బ్రతికించుకోవడానికి ఎన్ని మందులు పోసిన చేసేదేమీ లేక పోయానని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పశువైద్యాధికారులు గ్రామాల్లో పర్యటించి లంపి వైరస్ సోకినవాటిని గుర్తించి వ్యాధి నుండి మూగజీవాలను కాపాడాలని ఆయన కోరారు. ప్రభుత్వం లంపి వైరస్ ప్రత్యేక దృష్టి సారించి రైతులను ఆదుకోవాలని ఆయన తెలిపారు.

వలస బాట పట్టిన ప్రజలు

విశాలాంధ్ర - హొలాగుందా : హొళగుందా నుండి ఆదివారం దాదాపు 100 కుటుంబాలు సంగారెడ్డి జిల్లాకు వలస బాట పట్టారు. ఉపాధి కూలీ దొరకక తీవ్ర ఇబ్బంది పడుతున్నామని అప్పులు పెరిగాయని అప్పులు తీర్చలేక ఉపాధి లేక వరుస వెళుతున్నట్లు వలస కూలీలు గాదెప్ప మంజమ్మ, సిద్ధ లింగ, శివమ్మ, రాజా, మస్తానమ్మ, కొండపంప పార్వతి, ఊలెప్ప, ఒలియమ్మ, మల్లేష్, సిద్ధ హనుమంతమ్మ, తలవంత తెలిపారు కర్ణాటక రాష్ట్రం నుండి వాహనాల ద్వారా కూలీలు పత్తి ఏరడానికి మండలానికి రావడం వల్ల కూలి పని దొరకుండా పోయిందని కూలీలు వాపోయారు. సంగారెడ్డి జిల్లాలో పత్తి ఏరువేత పనులు జరుగుతున్నాయని కిలో 12 రూపాయలు ప్రకారంగా రోజుకు 60కిలోల ప్రకారంగా పత్తి ఏరువేత పనులు చేపట్టడం వల్ల 720రూపాయలురోజుకు సంపాదిస్తామని కూలీల ఏజెంట్ సిద్ధ లింగ తెలిపారు. ఉపాధి పనులు ప్రారంభించకపోవడంతో ఉపాధి పనుల కోసం ఎదురు చూశామన్నారు.అయోధ్య నగర్ బీసీ కాలనీ తదితర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో ప్రజలు వలస వెళ్లారు.